Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# “సయ్యాట నవల – సామాజికాంశాలు”

డా॥సముద్రాల ప్రిస్కిల్ల
తెలుగు శాఖాధ్యక్షులు
ఐడియల్ కళాశాల
కాకినాడ
7075091195

‘సయ్యాట’ నవలలో యువకుల చిలిపి పందాలున్నాయి. భార్యాభర్తల అనురాగం ఉంది. అనుమానాలున్నాయి. బెంగాల్ లోని దళితుల, ముస్లిముల వ్యధాభరిత జీవితాలున్నాయి. గిరిజనుల్ని దోపిడీలు చేస్తున్న అగ్రవర్ణాల కుతంత్రాలూ ఉన్నాయి. దశాబ్దకాలంగా అగ్రవర్ణాల ఏలుబడిలో ఉంటూ నిమ్న వర్ణాల అణచివేతలూ ఉన్నాయి. రవీంద్రుని కమ్మని కవిత్వం, కాళిదాసు కమనీయ వర్ణనలు, గోదావరి అందాలు, బెంగాల్ సాంప్రదాయక క్రీడలు, స్త్రీ గూఢచారుల “పత్తేదారీతనం”లోని హాస్య కదంబాలు, టి.వి. ఛానల్సు ఉద్యోగులు తమ “వృత్తి గ్లామర్”తో సమాజంలో ఏ విధంగా ఎదుగుతున్నారో తెలిపే వృత్తాంతాలు ఫాక్షన్ ముఠా రాజకీయాలు, పవిత్ర స్వాముల ముసుగులో స్వామీజీలు చేసే అమానవీయ నీచ నికృష్ట చర్యల చరిత్రలూ ఉన్నాయి. అన్నటువంటి ఎమ్మార్వీ సత్యనారాయణమూర్తిగారి మాటలు అక్షర సత్యాలు.

“నేను సయ్యాట రాసిన తరువాత అభిప్రాయం కోసం ఓ మిత్రుడికి ఇచ్చాను. ఆయన చదివి “చాలా బాగా రాశారు. ధైర్యంగా కూడా రాశారు. ఇది ప్రచురించాలంటే పబ్లిషర్‌కి, ఎడిటర్‌కి దమ్ము ఉండాలి ధైర్యం ఉండాలి. మగాళ్ళై ఉండాలి”. అని రచయిత పి.వి.సునీల్ కుమార్‌గారు చెప్పిన సంచలనాల ‘సయ్యాట’ నవలలో వాస్తవికత ఎంతగా ఇమిడి ఉందో, రచయిత ఎంత వాస్తవికతతో రాశారో అర్థం అవుతుంది.

**నవలలో కథా సారాంశం :**

న్యూస్ రీడర్ సీతారెడ్డి కెమెరా రూంలో నుంచి బయటకి వస్తుంది. కారుడోరు తీసి లోపలికి వెళ్ళేలోపు ఒక వ్యక్తి రావడం నోరు మూసి, రెండు కాళ్లూ చేతులు కట్టేసి కారులో తీసికెళ్ళిపోవడం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

అంటే కిడ్నాప్ చేయడం క్షణాల్లో జరిగిపోయాయి. ఇది రచయిత మొదటి ఎత్తుగడ పాఠకులను ఆసాంతం చదివించేందుకు అని గుర్తించొచ్చు.

"ముకుంద్" ఇన్‌కార్పోరేషన్ కంపెనీలోని సహోద్యోగులు తరుణ్, రాహుల్. వీరు ఇద్దరూ 'వైశాలి' అనే భాగ్యశాలిపై పందెం కడతారు. ఎవరికి ఆమె ఐలవ్ యూ చెప్తేవారికి ఓడినవాడు 20 లక్షల బైక్ ఇవ్వాల్సి ఉంటుంది. ఆమెను పడేసే క్రమంలో రాహుల్ జిమ్‌కి వెళ్ళి శరీరాన్ని ఫిట్‌నెస్‌గా మార్చుకుంటూ, డిన్నర్‌కి, దుర్గగుడికి, విజయవాడ ప్రాజెక్టు వర్క్‌కి వి.ఐ.పిగా వైశాలిని వెంటతీసికెళ్ళి ప్రయత్నిస్తూ ఆమెతో చెప్పించుకోవాలని ప్రయత్నిస్తాడు. ఈ క్రమంలో వైశాలి ప్రేమిస్తున్నాని చెప్పకపోయినా భార్య సృజన గొప్ప వ్యక్తిత్వం తెలుసుకొని చివరకు భార్యా సమేతుడై జీవిస్తాడు. తరుణ్ జిమ్‌కి వెళ్తూ, వైశాలిని వర్క్ కోసం తన వెంట తీసుకెళ్తూ గోదారి తీరంలో ఆటలు, పల్లెటూరి వాతావరణం, ఇంటికి తీసికెళ్ళి గౌరవంగా పరిచయం చేయడం జరుగుతుంది. చివరికి వైశాలి ప్రేమిస్తున్నానని చెప్పినా తనకు భార్య, కుమార్తె ఉన్నారని తెలిసి జాబ్ రిజైన్ చేసి వెళ్ళిపోతుంది. తరుణ్ అమ్మాయిలతో తిరుగుతున్నాడనే అనుమానంతో కజిన్ అయిన మంగళ ద్వారా కాపు కాయించి విఫలమవుతుంది భార్య భార్గవి. అక్క చెప్పినట్టు మంగళ ఇన్వెస్టిగేషన్ చేసి అక్కలో అనుమానాలు రేకెత్తించి మెయిల్ ద్వారా ఫేక్ మెసేజెస్ చూపించి, చివరకు తన భర్తే దుబాయిలో వేరే అమ్మాయితో ప్రేమవ్యవహారం నడుపుతున్నాడని తెలుసుకొని దుబాయి బయల్దేరేందుకు సిద్ధమవుతుంది.

చివరికి తరుణ్ సయ్యాటలో నెగ్గుతాడు. కానీ వైశాలిని ఇతరుల దృష్టిలో తగ్గించడం ఇష్టంలేక ప్రేమిస్తున్నాని చెప్పిన విషయాన్ని మనసులోనే దాచుకుంటాడు. రాహుల్ తరుణ్‌లా మారతాడు. ముకుంద రావు రాహుల్‌లా మారతాడు. సృజన మాత్రం ఎప్పటికీ యోగ్యురాలు.

**నామౌచిత్యం :**

వాస్తవానికి ఈ నవలలోని కథాంశం "సయ్యాట" అనే శీర్షిక నామంగా సార్ధకమైంది. తరుణ్, రాహుల్ ఇద్దరూ వైశాలితో సై అనిపించుకోవాలని పందెం ఆడితే వైశాలి వారిద్దరితో చిక్కని, అందని ఆట ఆడుతుంది. తరుణ్‌ని మరదలు మంగళ ఇన్వెస్టిగేషన్ ఆట ఆడితే చివరికి తన భర్త ప్రేమ ఆటలో బాధితురాలౌతుంది. మొత్తంగా చిన్న చేపను పెద్ద చేపమింగినట్టు కారుడ్రైవర్‌ని సీతారెడ్డి, ఆమెని రాహుల్, వీరిద్దరిని చంద్రం, వీరి ఆట కట్టించేందుకు సృజన ఇలా సయ్యాటలో ఆట కన్పిస్తుంది.

**నవలలో సామాజికాంశాలు :**

- ఉద్యోగ జీవనం.

- కమ్యూనిజం.
- కుటుంబజీవనం.
- దొంగస్వాములు.
- బెంగాల్ దళితుల జీవనం.
- సాహిత్యాంశాలు – రవీంద్రుని కవిత్వం.
  కాళిదాసు వర్ణనలు.
  పెద్దన వర్ణనలు.
- గోదావరీ ప్రాంతీయత.
- సినీరంగం.
- ఫ్యాక్షన్ ముఠా రాజకీయాలు.
- ఉద్యోగంలో ప్రాజెక్టులు.

**ఉద్యోగజీవనం :– సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల మనోవికారాలు:**

ముకుందరావు, తరుణ్, రాహుల్, వైశాలి ఉద్యోగులుగా ఉంటున్నారు. నామమాత్రంగా కుటుంబ జీవనం కొనసాగిస్తూ, అందులో ఇమడలేక చిన్నపాటి ఆనందాలకోసం అందమైన యువతి కోసం పందెం కట్టి ఐలవ్‌యూ అనిపించుకోవాలని తాపత్రయ పడి, ఆమె మనసులో స్థానం సంపాదించాలని తహ తహలాడి సినిమాలకు షికార్లకు తీసుకెళ్ళి ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం జిమ్‌కి వెళ్ళి భార్యలను పట్టించుకోకుండా లోలోపల సతమతమయ్యే ఉద్యోగులు తరుణ్, రాహుల్. ఉద్యోగం పేరుతో అందమైన తెలివైన అమ్మాయిలను దగ్గర చేసుకొని వారికి సాయం చేస్తున్నట్టే చేసి వాళ్ళ పొందుకోసం తహతహలాడుతుంటారు. వైశాలి అందం ఎత్తు తెలివితో పాటు సంస్కారవంతురాలు గనుక సహోద్యోగిగా జాగ్రత్తగా మెదులుతూ జీవిస్తుంది. రచయిత సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల మనోకుహరంలో దాగిన అంశాలను ధైర్యంగా, తేలికగా కళ్ళకు కట్టినట్టు చూపించాడు.

**కమ్యూనిజం – బెజవాడ కమ్యూనిష్టుల ప్రస్తావన**

నీ నవలలో తరుణ్ కమ్యూనిష్టు భావజాలం గలవాడు. తన కుటుంబ నేపథ్యం అది. మేడే నాడు బెజవాడలో అన్ని మేడల మీద ఎర్ర జెండాలు ఎగురుతాయని, అయినా కమ్యూనిజం వల్ల తామే బాగుపడాలనుకుంటారు గానీ ఎదుటి వాడిని చూడరనీ, అందుకే తోటరాముడు పెద్దింటి అమ్మాయిని పెళ్ళి చేసుకోగానే సినిమా శుభం పల్కుతుందిగానీ ఆస్తిని పేదలకు పంచినట్టు ఎక్కడా కన్పించదని

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

కమ్యూనిజం గురించి రచయిత దృక్పథం తెలియజేస్తాడు.

**కుటుంబ జీవనం – భార్యాభర్తలసంబంధాలు :**

తరుణ్ భార్గవి, రాహుల్ సృజన భార్యాభర్తలు రెండు విభిన్న మనస్తత్వాలున్న కుటుంబాలు. భార్గవి అనుమానంతో ఎప్పుడూ భర్తను వేధిస్తూనే ఉంటుంది. అందువల్ల తన చుట్టూ ఉన్నవారికి కూడా సంతోషం కరువే. అత్తామామలను ఆప్యాయతతో చూడలేకపోయింది. పైగా కజిన్ మంగళ దొంగసాక్ష్యాల ఆధారాలతో భర్తపై సాధిస్తూంటుంది. భార్య ప్రవర్తన వల్ల విసిగి మనసుకు హాయి కలిగించే వైశాలి కోసం తపిస్తాడు తరుణ్. భార్యాభర్తల మధ్య అపార్థాలు పరస్త్రీ వైపు ఆకర్షిస్తాయనడానికి చక్కని నిదర్శనం ఈ కుటుంబం.

రాహుల్ మాత్రం నిజానికి వైశాలి, సీతారెడ్డి వంటి వారిని చాకచక్యంగా తనవైపు ఆకర్షించుకుంటూ భార్యను పట్టించుకోకపోయినా, భార్య మహామూర్తి సృజన భర్తకు సహకరిస్తూ అపాయం నుండి రక్షిస్తుంది. నవలలో అత్యంత విలువైన పాత్ర, ఉత్తమ భార్య సృజన. కన్నబిడ్డను కిడ్నాప్ చేసినా, భర్త ప్రాణభీతితో తల్లడిల్లినా తన ఇమేజ్‌తో పరిష్కరించగల మహాసాధ్వి. పరస్త్రీ ఆశ్రితుడైనా సృజన తన సత్ప్రవర్తన వల్ల మారి భార్యతో సుఖజీవనం గడుపుతాడు రాహుల్.

తరుణ్, రాహుల్ రెండు విభిన్న మనస్తత్వాలు, విభిన్న కుటుంబ నేపథ్యాలు, విభిన్న మార్గాలు ఒక నవలలో ఒక నవలలో ఇమిడ్చి వాస్తవికతను జోడించి రచయిత చిత్రీకరించడం కనిపిస్తుంది.

**దొంగస్వాములు – స్వామిజీల రాసలీలలు :**

బ్రహ్మాండానందస్వామిది మధురై దగ్గర చిన్న పల్లెటూరు. చిన్నతనంలో జులాయిగా, పోకిరిగా తిరిగి అకస్మాత్తుగా దేవీదర్శనం జరిగి మహిమలు వచ్చాయని ప్రసిద్ధిపొంది బాబాగా పేరుతెచ్చుకున్నాడు. అందమయిన, మంచిదైన, నెమ్మదస్తురాలైన నందినిని అనుగ్రహం కలిగిందని, స్వామివారి పాద పూజ చేయాలని, గదిలోకి వెళ్ళి గంధపు నీళ్ళు పవిత్ర వస్త్రాలతో ఏకాంతంగా వెళ్ళాలని సూచించి, నిశ్శబ్ద నేతి దీపాల వెలుగులో ధూపపరిమళాల ముగ్గుల కులశాల మధ్య గంభీర ముద్రలో ఉన్న స్వామి ఆమెకు సైగ చేసి ఆమెను చేరి వివస్త్రను చేసి పని పూర్తి చేసి పైగా ప్రతిఘటిస్తే సమర్థించుకుంటూ ఫోటోలు చూపిస్తానని బ్లాక్‌మెయిల్ చేస్తూ..చేసే ఇలాంటి అకృత్యాన్ని నందిని అనుభవించినా చివరికి ఆధారాలతో పట్టుబడేలా చేసి బయట పడింది. బాబాలుగా పేరు తెచ్చుకొని ప్రాపంచిక ప్రాశస్త్యాన్ని పొందిన దొంగ బాబాల నిజ జీవితాలు ఈ నవలలో రచయిత సాక్షాత్కరించాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

Cover Page

**బెంగాల్ దళితుల జీవనం – బెంగాలలో దళితుల వ్యథలు :**

తూర్పు బెంగాల్‌లోని సుందర వనాలకు వలస వెళ్ళిన 'నామసూద్రులు' అనే కులానికి చెందిన బీదలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కమ్యూనిష్టులు వారిని సమర్ధించారు. కానీ అధికారంలోకి రాగానే బీడుభూములు ఆక్రమించి సాగుచేసుకునే వాళ్ళని నిర్దాక్షిణ్యంగా ఖాళీ చేయించారు. 1979 జనవరి 31వ జరిగిన పోలీసు కాల్పులో 36 మంది దళితులు మరణించగా, 2007 మార్చి 7న 50 మంది దాకా మళ్ళీ సింగూరులో చనిపోయారు. ఇక్కడ చనిపోయింది బలహీన వర్ణాలు, ముస్లింలు అన్న విషయాన్ని వాస్తవంగా ఉన్నది ఉన్నట్టు బయట పెట్టిన రచయిత ధైర్యానికి ఇదొక తార్కాణం.

బ్యూరోఆఫ్ అప్లైడ్ ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ వారు అధికారికంగా ప్రకటించిన ప్రకటనలో, దళిత మిర్రర్ డాట్‌కామ్ అనే వెబ్‌సైట్లో తెల్పిన వాస్తవిక అంశాలు ఏంటంటే భూసంస్కరణలు చేపట్టినా భూమి లేని నిరుపేదలు 48 శాతం నుండి 50 శాతం వరకు పెరిగారు. ఆదివాసీలు 20 శాతం నుండి 15 శాతానికి తగ్గారు. ప్రభుత్వోద్యోగాల్లో 129 దళితులు ఆదివాసీలున్నారు. బెంగాల్ జనాభాలో 30 శాతం వరకున్నారు. బాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయలేదు. అన్ని విషయాలు రచయిత నిశిత పరిశీలన దృష్టికి, సమాజంలో అట్టడుగున పడి కన్పించని విషయాలను వెలికి తీయడంలో ప్రతిభ కనిపిస్తోంది.

**ఉద్యోగుల ప్రాజెక్టు వర్కులు – పవర్ ప్రాజెక్ట్‌లు :**

నరసాపురం దగ్గర పవర్ ప్రాజెక్ట్ ముకుంద ఇన్‌కార్పోరేషన్ వాళ్ళ అధీనంలో నిర్మాణం జరుగుతుంది. ఈ కోణంలో రచయిత వాటి నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని జ్ఞాన పరిజ్ఞానంతో తెలియజేశారు. సముద్రంలో నుంచి సహజవాయువు పైపులైనులోనుంచి తెచ్చి నీటిని వేడిచేసి, ఆ ఆవిరితో టర్బైన్ను తిప్పడం వల్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ప్రపంచంలో ఏ విద్యుత్తు అయినా టర్బైన్ తిప్పడం వల్లే విద్యుత్ వస్తుంది. ఆటర్బైన్ తిప్పడానికి వాడే శక్తిని బట్టి న్యూక్లియర్ అనీ, బయో అనీ, టైడల్ అనీ అంటారు.

**సాహిత్యాంశాలు :**

రవీంద్రనాథుని కవిత్వం, కాళిదాసు, పెద్దన వర్ణనలు శ్రీనాథుని వర్ణనలు రచయిత నవలలో స్పృశించాడు. ఇది రచయితకు సాహిత్యంపై ఉన్న అభిలాషను తెలియజేస్తుంది. రవీంద్రనాథ్ ఠాగూర్ పద్యం కిల్...కిల్...అనే బెంగాలీ ఆట తెలుగులో తొక్కుడు బిళ్ళ ఆట గోదారి తీర అందాల మధ్య వైశాలితో తరుణ్ ఆడుతున్నప్పుడు రచయిత ప్రస్తావిస్తాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

"నా హృదయాన్ని నీ ఆట వస్తువుగా మార్చుకో
అదృశ్యమైన బంధంతో నన్ను నీతో బంధించు
\- - - - - - - - - - - -
\- - - - - - - - - - - -
మబ్బుల వెనక దాగిన నక్షత్రాలు
రహస్యంగా ఉద్వేగ సంతోషాలతో ఊగుతున్నాయి.
నా హృదయాన్ని పూర్తిగా నింపు సంతోషంలో"....

**పాత్రలు :**

రచయిత పాత్రలు రెండు రకాలుగా కథలో వినియోగిస్తాడు. 1. కథకు అనుకూలంగా పాత్రలు సృష్టించడం 2. పాత్రలకు అనుకూలంగా కథరాయడం. ఇక్కడ రచయిత పాత్రలను వాస్తవికతలో జోడించి కథ రాయడం కన్పిస్తుంది. పాత్రలకు తగినట్టుగా కథ, కథలోని సంఘటనల సృష్టికి తగ్గట్టుగా పాత్రలు కన్పిస్తాయి. స్త్రీ పాత్రలు చాలా ఉన్నతమైనవిగా కన్పిస్తాయి. తరుణ్ మీద భార్గవి, మంగళ డామినేట్ చేస్తే, రాహుల్ మీద సృజన పాత్ర హైలెట్. సమాజంలో మనకు కళ్ళెదురు కన్పిస్తున్న వాస్తవాలుగా ఈ పాత్రలు రూపుదిద్దుకున్నాయి.

**1. తరుణ్ :**

కమ్యూనిష్టు కుటుంబం. దేవుడ్ని నమ్ముతాడు. చదువులో దిట్ట. కానీ ప్రేమ విషయంలో పులిహోర. అమ్మాయిల మనసులోని ప్రేమను గుర్తించలేడు. భార్గవికి భర్త. పూర్తిపేరు కొల్లిపర్ల నాగవెంకటలుముంబాతరుణ్.

**2. భార్గవి :**

తరుణ్ భార్య. గుంటూరు. భర్తను అనుమానిస్తూ, శాంతి సంతోషాలు కరువై చిరాకు పరాకులతో ఎదుటి మనిషిని ప్రేమించలేని నిస్సహాయురాలు.

**3. రాహుల్ :**

సృజనకు భర్త. అమ్మాయి మనసులు ఇట్టే పట్టేయగలడు. భార్య చూపించే ప్రేమ ద్వారా తన ప్రవర్తనను మార్చుకుంటాడు.

**4. సృజన :**

ఉన్నతమైన భావాలు, వ్యక్తిత్వం కలిగి పాద నమస్కారం పొంద గలిగిన యోగ్యమైన

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

పాత్ర సృజన. రాహుల్‌కి భార్య. భర్తకుసైతం నచ్చే మెచ్చే పాత్ర.

**5. వైశాలి గంగోపాధ్యాయ :**

5 అడుగుల ఆరు అడుగుల 9 అంగుళాలు. మేనిరంగు. బెంగాల్ అమ్మాయి. పురుషులకు అందని అందంగా వారి మనో వీధుల్లో విహరించే భాగ్యశాలి.

**6. సీతారెడ్డి :**

న్యూస్‌రీడర్. ధైర్యవంతురాలు. తరువాత ఛానెల్‌ని కొనుక్కుంటుంది. పొడగరి. అవసరాలను తీర్చే డబ్బు కోసం రిస్క్ చేయగల నేర్పరి.

**7. ముకుందరావు**

"ముకుంద్ ఇన్‌కార్పోరేషన్" కంపెనీకి బాస్. తన పెద్దరికాన్ని అధికార దర్పంతో కాకుండా ఉద్యోగుల మధ్య మధ్యవర్తిగా ఉంటూ అక్రమంగా ప్రవర్తించే దొంగ బాబాను కూడా తిప్పికొట్టగల అసహనం కలావాడు. ఈ పాత్ర తను కంపెనీకి లాభాలు వస్తే చాలు అనుకునే వారికి ప్రతీక.

**8. నందిని :**

అమెరికాలో చదివినా దొంగబాబాల మోసంలో నలిగిపోయి చివరికి వారి అకృత్యాన్ని బయట పెట్టిన ధైర్యశాలి.

**9. త్యాగరాజు :**

తరుణ్‌కి సన్నిహితుడు. తరుణ్‌ని మంగళ చేసే ఇన్వెస్టిగేషన్ నుండి కాపాడినవాడు. ఇతరుల కోసం త్యాగం చేస్తుంటాడు. బ్రహ్మానందస్వామి దొంగబాబా, తప్పు చేస్తూ సమర్థించుకుంటూ బ్లాక్ మెయిల్ చేస్తుంటాడు.

**10. చంద్రం :** ఫ్యాక్షనిష్టు.

**11. మంగళ :**

మంగళ భార్గవికి కజిన్. అమ్మ చెల్లి కూతురు. బావను తప్పు పట్టించాలని ఇంటరాగేషన్, ఇన్వెస్టిగేషన్ చేసి ఓడిపోయి భర్త దగ్గరకి దుబాయి పోతుంది.

రచయిత వాడిన పదజాలం, సామెతలు, పోలికలు, వాక్యాలు, పడికట్టు పదాలను చదివి విసుగెత్తిన పాఠకుడికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయి. వాస్తవికతకు దగ్గరగా కనిపిస్తాయి. అవి కొన్ని చూద్దాం...

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**పోలికలు :**

✓ గజేంద్రమోక్షంలో మొసలి ఏనుగులాగ ఆమె

✓ అత్తారింటికి వెళ్ళే మనుగుడుపు పెళ్ళికొడుకులా

✓ హెలికాప్టర్ షాట్ కొడుతున్న ఆడ ధోనీలా

✓ పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయేమో

✓ ఆడవాళ్ళు ఓటరు మనసు లాంటి వాళ్ళు

✓ మబ్బుల్లో నీళ్ళు చూసి ముంత ఒలకబోయడం మూర్ఖత్వం

✓ చచ్చిన చక్రవర్తికంటే బతికున్న బిచ్చగాడు మేలు

✓ ఫైర్ లేని వంటిల్లుండదు. ఎఫైర్ లేని మగవాడుండడు.

**పాఠకుడ్ని ఆకట్టుకొనే కొన్నివాక్యాలు :**

✓ భార్య అన్నం, మంచి నీళ్ళలాంటిది. ప్రాణాలు నిలబడాలంటే అవేకావాలి.

✓ కవిత్వం ఫిలాసఫీ. ఇవి తెలియనివాళ్ళు చాలా కోల్పోతారు. అవేంటో తెలిసేలోగా వాళ్ళ

✓ జీవితాలు అయిపోతాయి.

✓ ఎక్కడ ప్రేమ, ఆప్యాయత, అభిమానం, వాత్సల్యం దొరకుతాయో అది ఇల్లు. అది లేనిది కొంప.

✓ ఆమె ఉన్నత వ్యక్తిత్వాన్ని చూడాలంటే హిమాలయాలు కూడా ఆమె పాదాల ఎత్తునుండి తల ఎత్తుకుని చూడవలసిందే.

**ముగింపు :**

సయ్యాట నవల రచయిత పి.వి.సునీల్ ఐ.పి.యస్ వృత్తిలో ఉంటూ సాహిత్యాన్ని సృష్టించడం గొప్ప విషయం. సయ్యాట నవలలో పాత్రలు, సంఘటనలు వాస్తవికతను దగ్గరగా కన్పిస్తాయి. సాఫ్ట్వేర్ ఉద్యోగుల మనస్తత్వాలు, స్వార్ధపరులైన కమ్యూనిష్టుల వల్ల జరిగే నష్టాలు, ఆధ్యాత్మికత కంటే మనవీయ విలువలు ఉన్నతమైనవని వ్యాపారలాభాలు ఆర్జించడంలో పడిపోయి ప్రేమరహిత జీవనాన్ని ఎలా జీవిస్తున్నారో, అప్యాయతానురాగాల్ని పంచి పెట్టాలన్న అంశాలను నవలలో సున్నితమైన అంశాలుగా కన్పిస్తాయి.